

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 16 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## నాచారానికి నిధుల వరద



2

మూడు నెలల్లో పీహెచ్‌సీ నిర్మాణాన్ని

# పూర్తిచేస్తాం

మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ బ్యూరో, మార్చి 15(నినాదం న్యూస్): మూడు నెలల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 43 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామని, ఏసీ సౌకర్యాన్ని కలగజేస్తామని, అన్ని రకాల జబ్బులకు చికిత్స అందించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే అదనపు నిధులు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఈ ప్రాంత ప్రజలు చికిత్స కోసం దూరంగా వెళ్లకుండా ఉన్నచోటే చికిత్స పొందేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్టు ఆయన వెల్లడించారు .ఆస్పత్రిని పూర్తి హంగులతో నిర్మించేందుకు అవసరమైతే తన నిధుల నుండి 50 లక్షల రూపాయల ఇస్తానని తెలిపారు .ఏ ఆపద వచ్చినా తాను ఆదుకునేందుకు సిద్ధంగా మిగతా2లో



# రోడ్ల నిర్మాణానికి కేంద్రం

# రూ.850 కోట్లు మంజూరు

## బండి సంజయ్ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం

## సహకరించిన రేవంత్ ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పిన బండి సంజయ్

**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్):** కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి రూ.850 కోట్లను కేంద్రం ఆమోదం తెలిపిందిత. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సంబంధించి మొత్తం 31 రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి కమల్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రతిపాదనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4 రహదారుల నిర్మాణానికి రూ.107 కోట్లను విడుదల చేసింది. కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల పరిధిలో మొత్తం 57 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసింది. వాటిలో గన్నేరువరం నుండి బెజ్జంకి వరకు మొత్తం 23 కి.మీల పరిధిలోని సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరిస్తూ నిర్మాణం చేపట్టను న్నారు. ఇందుకోసం రూ.32 కోట్లను విడదలు చేశారు. అట్లాగే అంతక్కపేట నుండి కొత్త కొండ వరకు మిగతా2లో

# అరెస్ట్ మంచికే..!

**కవిత అరెస్టు బిజెపి, బీఆర్ఎస్‌లకు కలిసివచ్చేనా.?**

**కొద్ది గంటలు నోటిఫికేషన్, అంతకంటే ముందే కవిత అరెస్టు.!!**

*(కట్టా నరేంద్రచారి, సీనియర్ జర్నలిస్టు)*



నక్సలైట్ పార్టీ నాయకుల అరెస్టులు, తీవ్రవాద పార్టీ సానుభూతిపరుల అరెస్టులు.. వీటిని పక్కన పెడితే రాజకీయ పార్టీ నాయకుల అరెస్టులు అన్నీ కూడా ఆయా పార్టీల నాయకుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసినవే. జైలుకు వెళ్లి వచ్చిన జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అండర్ ట్రియల్ గా రిమాండ్ వెళ్లి వచ్చిన చంద్రబాబు నాయుడు రేపు ముఖ్యమంత్రి అవుతారు అంటున్నారు. అనేక కేసులో అరెస్ట్ అయిన రేవంత్ రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది నాయకులు అరెస్ట్ అయిన వారే. ఇప్పుడు శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్టింగ్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్కాన్ కేసులో అరెస్ట్ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ అరెస్ట్ సమయంలో కవిత చెదురు బెదురు లేకుండా చాలా ధైర్యంగా ముందు సీట్లు కూర్చొని అభివాదం చేస్తూ వెళ్లిపోయారు. ఇలా రాజకీయ నాయకులు అరెస్ట్ కావడం ఆ తర్వాత విడుదల కావడం చాలా సర్వసాధారణమైన విషయం వాళ్లకు మిగతా2లో

## నాచారానికి నిధుల వరద

- మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం
- పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 15 నినాదం న్యూస్**
మల్హర్ రావు మండలంలోని నాచారం గ్రామం కి పలు రోడ్ల నిర్మాణం కోసం 70 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడంతో సంతోషంతో గ్రామస్తులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాచారం గ్రామంలో రాజులు నుండి మల్లన్న గుట్ట వరకు 15 లక్షలు, గ్రామపంచాయతీ నుండి బీసీ కాలనీ వరకు 10 లక్షలు, తాడువాయి రోడ్డు కోసం 20 లక్షలు, వాజితూ నుండి ఎస్సీ కాలనీ వరకు 10 లక్షలు, వాజిత్ లింకు రోడ్డు నుండి పోచమ్మ రోడ్డు వరకు 10 లక్షల రూపాయలు, భూక్య సతీష్ ఇంటి నుండి సత్తెనపల్లి దశరథం ఇంటి వరకు 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో గ్రామానికి 70 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నందుకు గ్రామస్తులు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, బిరుదు దేవేందర్ మరియు నాచారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో పీహెచ్‌సీ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)
ఉన్నానని, అవసరమైతే అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు పంపిస్తామని ,ప్రత్యేకించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని దత్తత తీసుకొని మరిన్ని సేవలు అందించేలా చూస్తామని అన్నారు. అనంతరం మంత్రి నాగార్జునసాగర్ రోడ్ లో 11 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ ,ఆర్డిఓ రవికుమార్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## రోడ్ల నిర్మాణానికి కేంద్రం రూ.850 కోట్లు మంజూరు



(మొదటిపేజీ తరువాయి..)
మొత్తం 10 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు విడుదల చేశారు. మల్యాల నుండి నూకపల్లి, రామన్నపేట గ్రామాల మీదుగా కాచపల్లి వరకు మొత్తం 11.7 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేశారు. దీంతోపాటు హుస్నాబాద్ నుండి రామవరం వరకు మొత్తం 11.5 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూన.25 కో ట్లను విడుదల చేయడం గమనార్హం.మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం సీఆర్ఐఎఫ్ కింద రూ.107 కోట్లను విడుదల చేయడంపట్ల బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్రుతజతలు తెలిపారు. రాష్ట్రాభివ్రుద్ధి, రోడ్ల నిర్మాణం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని బండి సంజయ్ తెలిపారు. తాము పంపిన ప్రతిపాదనలకు పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం సహకరించి ఉంటే రోడ్ల నిర్మాణానికి మరిన్ని నిధులు వచ్చేవన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్రాభివ్రుద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే నిధులొస్తాయనడానికి ఇది నిదర్శనమన్నారు.

# అరెస్ట్ మంచికే..!

(మొదటిపేజీ తరువాయి..)
ముందే తెలుసు ఇది కేసు నిలిచేది కాదు బొంద కాదు ధైర్యంగ అరెస్టుకు సిద్ధమై వెళ్ళిపోతుంటారు. ఇందులో కవిత ఒకరు ఆమె మొదటి వరూ కారు, చివరి వారు కారు. సామాన్యులను అరెస్టు చేసినప్పుడు వారి ముఖాల్లో కనిపించిన భయం ఆందోళన రాజకీయ నాయకుల ముఖాలు కనిపించవు. కారణం అందరికీ తెలిసిన విషయమే.

దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాల్లో ఒక సెన్సేషనల్ వార్త అదే కవిత అరెస్టు.. ఆమె అరెస్ట్ అవుతారని ఏడాదికాలంగా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా వార్తలు ప్రసారం చేసి ..చేసి, అలసిపోయాయి. కొందరు మేధావులను జర్నలిస్టు ఫోర్ కాస్ట్ రైటర్లు కవితను రానున్న పార్లమెంట్ ఎన్నికల సమయంలో కొద్ది రోజుల ముందు అరెస్ట్ చేస్తారని వార్తలు ప్రసారం చేశాయి. అది అసెంబ్లీ ఎన్నికల ముందు అంటూ కొందరు పార్లమెంటు ఎన్నికల ముందు అంటూ కొందరు వార్తలు ఇచ్చారు దాని వెనుక లాభాలను కూడా ఆపాదించారు. కవితను అరెస్టు చేయడం ద్వారా బిజెపికి బాగా కలిసి వస్తుందని, కవిత అరెస్టును ప్రతిఘటించడం ద్వారా బిఆర్ఎస్ కు ఓట్లు పెరుగుతాయి సీట్లు పెరుగుతాయి అంటూ అంచనాలు వేశారు. ఈ సమయంలో శుక్రవారం సాయంత్రం అనూహ్యంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు కవితను ఢిల్లీ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అరెస్ట్ చేసి అత్యవసరమైన విమానంలో ఢిల్లీకి తరలించారు. కవిత అరెస్టు వార్త తెలంగాణ ప్రజల రక్తం మరిగించలేకపోయింది, యువకుల్లో రక్తం ఉడికించలేకపోయింది. ఈ రాత్రి టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు గొడ్డలి గుత్ప కట్టలు వేసుకొని బయటకు వెళ్లలేక పోయారు. రేపు చూద్దాం అంటూ శుక్రవారం గడిపారు అందిస్తానం శనివారం ఎలాంటి పిలుపు ఇస్తుందో చూద్దాం అంటూ వాయిదా వేసినట్లు రాష్ట్రం ఒక్కసారి సైలెంట్ గా ఉండిపోయింది .కేటీఆర్, హరీష్ రావు లాంటి నాయకులు ట్విట్టర్ వాట్సప్‌లలో మాత్రం నిరసన తెలియజేశారు.

శనివారం కేంద్ర ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికలపై నోటిఫికేషన్ విడుదల కంటే కొన్ని గంటల ముందే కవిత ను అరెస్టు చేయడం, చెడ్డి వేసుకొని వాళ్లు కూడా ఆమె అరెస్టు వెనుక రాజకీయ ప్రయోజనాలను అర్థం చేసుకోగలరు. చాలా కాలంగా కవిత అరెస్టు అవుతారని అది కూడా ఎన్నికల సమయంలో మాత్రమే కవిత అరెస్టు తధ్యమంటూ అభిప్రాయపడుతున్న వారికి ఈ వార్త ను అసలు పట్టించుకోని లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడం ఆ తర్వాత ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టచ్ లోకి వెళ్లడం కొందరు ఏకంగా ఎంపీలు టిఆర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం బిజెపి టికెట్ కోసం ప్రయత్నించడం ఈ పరిణామాలన్నీ టిఆర్ఎస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి మరోవైపు మోడీ ప్రభంజనం దేశవ్యాప్తంగా మొదలైందని అందులో తెలంగాణలో కూడా కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని కొన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి ఈ సమయంలో వస్తున్న సర్వేలు కూడా కాంగ్రెస్కే అధిక సీట్లు ఇవ్వడం విశేషం ఈ పరిణామ క్రమంలో కవితను అరెస్టు చేయడం ద్వారా బిజెపికి ప్రజల్లో గ్రాఫ్ పెరుగుతుందన్న అభిప్రాయంతో అరెస్టు కోసం కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చాయి అంటున్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో టిఆర్ఎస్ కు సీట్లు పెరిగిన బిజెపికి ఓట్లు పెరిగిన ఈ రెండు కూడా మోడీ గ్రాఫ్ పెంచేవి అంటున్నారు ప్రస్తుత పరిస్థితుల్లో కవిత అరెస్టు ద్వారా మాత్రమే ఇవన్నీ లాబిస్తాయని గట్టి నమ్మకంతోనే ఎన్నికల నోటిఫికేషన్కు కొన్ని గంటల ముందు కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారని పేర్కొంటున్నారు ఇకపోతే ఎమ్మెల్సీ కవిత రేపటి ఎన్నికల్లో మునుపటి మాదిరిగా నిజామాబాదు నుండి కానీ ఇతర పార్లమెంటు స్థానం నుండి కానీ పోటీ చేసే అవకాశం లేదు అలాంటి నిర్ణయం కూడా పార్టీలో లేదు ఈ సమయంలో లిక్కర్ స్కామ్ లోఆరోపణలు ఎదుర్కొంటున్న కవితను అరెస్టు చేసి ఏలు పంపించడం ద్వారా ఇటు బిజెపికి ఇమేజ్ పెరగడం, అటు ప్రశ్నించి నిలదీసి కేంద్రంపై రాజకీయ దాడి పెంచితే టిఆర్ఎస్కు రెండో మూడో ఎంపి స్థానాలు పెరిగిన లాభమే నన్న అభిప్రాయం ఆయా రెండు పార్టీ నేతల్లో రావడం వల్లే కెసిఆర్ కూతురు కవిత అరెస్టు జరిగిందని అంటున్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడుగా సునీల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ బషారత్ ఉల్లా

**మహేశ్వరం, మార్చి 15 (నినాదం న్యూస్):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా సునీల్ జాదవ్ , తెలంగాణ ఉపాధ్యక్షుడు గా మహమ్మద్ బషారత్ ఉల్లా, మైనారిటీ అధ్యక్షుడుగా మహ్మద్ పాషా, మలావత్ విట్టల్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడుగా అబ్దుల్ కలీం ఎన్నికయ్యారు. హైదరాబాద్ జిల్లా తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల, ఉపాధ్యక్షులకు పూలు మాలలు వేసి శాలువాతో సత్కరించి ఉత్తరాలను అందజేశారు. వారికి సహకరించిన అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు



కృషి చేస్తానన్నారు. మాకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**మునగాల,మార్చి15 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని ముకుందాపురం స్టేజి నేషనల్ హైవే 65 జాతీయ రహదారిపై కారు ను బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి(55) వ్యవసాయ పనుల నిమిత్తం ముకుందాపురం శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ లో క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసి బేతవోలు తిరుగు ప్రయాణంలో ముకుందాపురం నుంచి హైవే క్రాసింగ్ సమయంలో యూటర్న్ వద్ద ముకుందాపురం వద్ద వెనుక నుంచి వేలింగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం గురించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## ఖానాపూర్ నూతన సిఐ బాధ్యతలు

**ఖానాపూర్, మార్చ్ 15 (నినాదం న్యూస్)**
ఖానాపూర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఐ సైదా రావు గారు బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు సి ఐ గా పనిచేసిన డీ మోహన్ శ్రీరాంపూర్ కు బదిలీ అయ్యారు.బాధ్యతలు స్వీకరించిన సి ఐ గారిని ఖానాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.సి ఐ గారు మాట్లాడుతూ పట్టణ శాంతి భద్రతలను కాపాడతానని, అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.



# సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం



**మల్యాల, మార్చి 15 (నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి 107 కోట్ల నిధులు మంజూరు చేయించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. మల్యాల ఎక్స్ రోడ్ వద్ద గల నూకపెల్లి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ శు క్రవారం దేశంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 850 కోట్ల రూపాయలను ప్రధాని నరేంద్ర మోడీ మంజూరు చేస్తే అందులో 107 కోట్ల రూపాయలను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి రావడం బండి సంజయ్ కి నియోజకవర్గం అభివృద్ధిపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బండి సంజయ్ ని మరోసారి ఎంపిక గెలిపించాల్సిన బాధ్యత ప్రజల పై ఉన్నాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్, కెల్లేటి రమేష్, పిల్లి రాజశేఖర్, బొడిగె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం స్వామివారి కళ్యాణం

**మహేశ్వరం, మార్చి 15 (నినాదం న్యూస్)**
మండలం లోని చరికొండ గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగ జరుగుతున్నాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణమహోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా జరిగింది.స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.రాత్రికి రాథోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు రథాన్ని పూలతో సుందరంగా అలంకరించారు.అర్ధ రాత్రి జరిగే రాథోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని నిర్వాహకులు కోరారు. కల్యానోత్సవంలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,దేవాదాయశాఖ ఈఓ మోహన్ రావు,జడ్పీటీసీ సభ్యుడు జర్పుల



దశరథ్ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్,మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి,పిసిసి కార్యవర్గ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,జోగు వీరయ్య,మహిళలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

**మహేశ్వరం, మార్చి 15 (నినాదం న్యూస్)**
ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరక్టర్, పిఎసిఎస్ అధ్యక్షుడు గంప వెంకటేశ్ గుప్త అన్నారు. మండల కేంద్రంలో ని మస్జీద్ ఖుబా లో గ్రామానికి చెందిన గౌస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వెంకటేశ్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలను విరమించిన అనంతరం గౌస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు మహేష్, శ్రీను, మసీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్, జహంగీర్ అలీ, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ ఎన్.సుధాకర్ రావు మరణం తీరని లోటు

## ● మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**తొర్రూరు మార్చి 15 (నినాదం న్యూస్):** మాజీ శాసనసభ్యులు డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామంలోని సుధాకర్ రావు స్వగృహంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పాత చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి) నియోజకవర్గంలో శాసన సభ్యులుగా పనిచేసి నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారంలో అహర్నిశలు కృషి చేయడమే కాకుండా నియోజకవర్గ ప్రజలకు ఎంతోమందికి ఎనలేని వైద్య సేవలు అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సుధాకర్ రావు అని కొనియాడారు. మీ మరణం పార్టీకి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని మీరు చేసిన పనులతో మీరు పలువురికి చేసిన



వైద్యం వల్ల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. నివాళులర్పించిన వారిలో నెల్లికుదురు మండలం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి గూడెం ఎంపీటీసీ బత్తిని అనిల్, భారత రాష్ట్ర సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోదీ రోడ్ షోలో పాల్గొన్న పులిమామిడి రాజు

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 15 (నినాదం న్యూస్ )**
మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రధాని నరేంద్రమోదీ విజయ సంకల్ప రోడ్డుషో కార్యక్రమం మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో మీర్జాలీగూడ నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సంగారెడ్డి నియోజక వర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజుతో కలిసి సంగారెడ్డి బీజేపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ అన్నను మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించవసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రోడ్ షో కు విచ్చేసిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నక్కల శ్రీనివాస్, ఎంపీటీసీ ప్రభాకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఏశ్వంత్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు అవన్ కృష్ణ కాంత్, సందీప్,శివ శంకర్, మల్లెం లక్ష్మణ్, నల్ల సాయి కిరణ్, విష్ణు, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు పవన్, రమేష్, తిర్మల్, అనిల్ రాగం, చిన్న, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్,అభిలాష్, మనోజ్, మహేష్, శివ, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

## ● ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పట్నం సుభాష్



**సదాశివపేట మార్చ్ 15(నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అని అన్నారు. శుక్రవారం ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పట్నం సుభాష్ ఆధ్వర్యంలో సదాశివపేట లో సంబరాలు నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీ చౌక్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు సమర్పించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పట్నం సుభాష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ముదిరాజ్ సామాజిక సంఘం కార్పొరేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వందరోజులనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అర్హనీయమన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు 16 కులాల కార్పొరేషన్ లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కొహిర్ రఘు, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ రాయిపడ్ రమేష్,ముదిరాజ్ సంఘం పట్టణ కార్యదర్శి నల్ల శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సాతాని శ్రీశైలం,కార్యవర్గ సభ్యులు పట్నం మధు, పట్నం మురళి,సున్నం కృష్ణ, మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకా.. పశువులకు రక్ష: డాక్టర్ శ్రావణి

**మునగాల,మార్చి15(నినాదం న్యూస్):** పశువులకు వైరస్ ద్వార వ్యాపించే గాలికుంటు వ్యాధి(3 నెలలు పైబడిన వాటికి) నివారణ కోసం మార్చి 15 నుండి ఏప్రిల్ 16 వరకు ఉచిత టీకాలు వేస్తున్నట్లు రేపాల ప్రాథమిక పశువైద్యా కేంద్రం డాక్టర్ శ్రావణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..,మూగజీవాలపై పలు రకాల వ్యాధులు దాడి చేస్తుంటాయి. ముఖ్యంగా వైరస్ ద్వార గాలికుంటు వ్యాధి ప్రబలుతుంది. ఫుట్ అండ్ మౌత్ డిసీజ్‌గా ఈవ్యాధిని పేర్కొంటారు. గాలిలో తేమశాతం అధికంగా ఉన్నప్పుడు గాలికుంటు వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన సమయంలో పశువుల్లో గర్భం విఫలమవుతుంది. నోరు, మూతి, కాళ్ళు, గిట్టలపై పుండ్లు, బొబ్బలు రావడం, నోటి నుంచి విపరీతంగా సురగ రావడం, తీవ్ర మైన జ్వరం వ్యాధి లక్షణాలుగా



చెప్పవచ్చు. పశువుల అంతస్రావాల (లాలజలం, పుండ్ల నుంచి కారే రసి) వల్ల వ్యాధి మిగతా పశు వులకు వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది. వ్యాధి కారక క్రిమి ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి గాలి ద్వార వ్యాప్తి చెందుతుంది. గాలిలో తేమశాతం అధికంగా ఉన్నప్పుడు ఒక చోటు నుంచి మరో చోటుకు త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి ఎక్కువగా ఆగస్టు, సెప్టెంబర్, మార్చి, ఏప్రిల్ నెలల్లో సోకుతుంది. ప్రతి ఏటా ఈనెలల్లో వ్యాధి నివారణకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా టీకాలు వేస్తుంది. ఈవ్యాధి సోకిన పశువుల్లో ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది. జ్వర తీవ్రత పెరిగి పశువులు నీరసిస్తాయి.

ఫలితంగా పాడి రైతులు ఆర్థికంగా నష్టపోతాం న్నారు.పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా పశువైద్య సిబ్బంది గ్రామగ్రామాన ఉచితంగా టీకాలు వేస్తున్నాట్లు ఇందులో భాగంగా పాడి రైతులకు ముందస్తుగా సమాచారం అంది స్తున్నామనీ, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని పశువులకు టీకాలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ షేక్ అబ్దుల్ లతీఫ్, గోపాలమిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి చేయూత



**మల్యాల, మార్చి 15 (నినాదం న్యూస్ )** మల్యాల మండల కేంద్రానికి చెందిన పేదింటి ఆడబిడ్డ ఉంగరాల వరలక్ష్మి వివాహా నికి మల్యాల మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు గుండేటి సంతోష్, గుండేటి రవితేజలు 10 వేల నూట పదహారు రూపాయల ఆర్థిక సహా యాన్ని అందించారు. వరలక్ష్మి తండ్రి రాజయ్య హోటల్ నడిపిస్తూ జీవ నం సాగిస్తుండగా వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండ్దంతో వివాహానికి చేదోడుగా ఉండేందుకు ఆర్థిక సహాయం అందిం చినట్లు సంతోష్, రవితేజలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట మండల కేంద్రానికి చెందిన అర్జునపల్లి రాయనర్సు, గుండేటి రమేష్, నాగుల రాకేష్, గుగ్గిళ్ళ వెంకటేష్, బొట్ల సాగర్, శివ తదితరులు ఉన్నారు.

## రేపు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు మార్చి 15(నినాదం న్యూస్)** పాలేరు : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9:30గంటలకు కూసుమంచి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 10గంటలకు జీళ్లచెర్వులో సీసీ రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు చెర్వుమాదారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఒంటిగంటకు కైకొండాయిగూడెంలో సీసీరోడ్లకు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మహబూబాబాద్ లో జరిగే మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## తాగునీటి అవసరాలకోసం పైప్ లైన్‌కు శంకుస్థాపన



**మునగాల,మార్చి 15 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని వెంకటారామాపురంలో నీటి సమ స్యను గుర్తించి తాగు నీరు కోసం తెలంగాణ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు మరియు కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేసిన పైప్ లైన్ కు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కీత రమేష్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాట్లాడుతూ మునగాల మండలంలో ప్రతి గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చేయాలని వెంకట్రాంపురం గ్రామానికి బోరు పైప్ లైన్ కి మూడు లక్షలు మంజూరు చేయటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టు వెంకటేశ్వర్లు, దొంగరి సత్యం, కోడి నరసయ్య, మైలాశెట్టి రాంబాబు, సుధాకర్, మైలర్ శెట్టి కృష్ణ, గోపతి ఆశయ బాబు, వెంకటేశయ్య,జెట్టి లక్ష్మయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునగాల ఎస్‌సి కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



**మునగాల,మార్చి15(నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రం ఎస్.సి కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి మునగాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భీమపంగు శంకర్, రషీద్, పంది జాను లు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొమ్ము ఈదారావు మాట్లాడుతూ.. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి 3 లక్షల రూపాయలతో నూతనంగా డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం లేకుండా చక్కని వాతావరణాన్ని కల్పించాలని అత్యధికంగా డ్రైనేజీ నిర్మాణం, తాగు నీరుకి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, తద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని తెలిపారు.

## ప్రత్యేక కార్పొరేషన్‌పై హర్షం

**ధర్మారం మార్చ్ 15 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలో ప్రాథమిక గొత్తెల కాపరులు సంఘం ధర్మారం మండల అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర యాదవ కురుమ కార్పొరేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కేబినెట్ సమావేశంలో ఆమోదించబడ్డ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ యాదవ కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం యాదవుల అభివృద్ధి కోసం నిరంతరం సమస్యలు పరిష్కారం పనిచేస్తుందని అన్నారు.యాదవ్ కార్పొ రేషన్ ఏర్పాటు చేసిన ందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక అభినం దనలు



ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్ మాజీ జిల్లా కార్యదర్శి ఆవుల మల్లయ్య గొర్ల కాపరుల సం ఘం మండల ఉపాధ్యక్షులు మంద మల్లయ్య మేండే మహేందర్ జెల్లా సంపత్ ఆవుల మహేష్ కొమ్మ లచ్చయ్య యూత్ అధ్యక్షుడు తుమ్మల తిరుపతి ఈదుల శ్రీనివాస్ ఆవుల నర్సయ్య తుమ్మల రాజయ్య వెల్పుల రాజేశం వేల్పుల తిరుపతి మారం సది సండినేని రజమల్లు, కోలా తిరుపతి, మండల యాదవ కుర్మా లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**మహేశ్వరం మార్చి 15 ( నినాదం న్యూస్):** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. చికిత్స పొందుతున్న రోగులకు ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలలో మరింత ఎత్తుకు ఎదిగి



ఉన్నతమైన పదవులను స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, మాజీ సర్పంచ్ యాదయ్య, ముద్వెన్ గ్రామ అధ్యక్షుడు మధు, క్యామ రాజేష్, భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, శేఖర్ గౌడ్, మహేష్, తిరుపతి రెడ్డి, గంజి చంద్రశేఖర్ ప్రవీణ్ గౌడ్, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, దర్శన్, నరేష్, నరేష్, శ్రీను శ్రీశైలం, లక్ష్మణ్, సేవ్యా రవి, మోహన్, కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీకి నిధులు మంజూరు చేసిన ఎంపి బండి సంజయ్



**చొప్పదండి మార్చి 15(నినాదం న్యూస్)** చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలోని యాదవ రాజన్నల కులస్తుల మేకల మార్కెట్ (మండి) కాంపౌండ్ వాల్ కొరకు గతంలో వినతి పత్రాన్ని అందజ ేయగా, స్పందించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వగా, మొదటి విడత 3 లక్షలు మంజూరు చేశారు. రెండు లక్షలు మే నెలలో మంజూరు చేస్తానని తెలిపారు. శుక్రవారం సంఘంలో యాదవ రాజన్న ల కుల సంఘం ప్రెసిడెంట్ మెరుగు జన్నయ్య మాట్లాడుతూ అడగగానే స్పందించి నిధులు మంజూరు చేయించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లకు కుల సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం గౌరవ అధ్యక్షులు మొగిలి సారయ్య, ఉపాధ్యక్షులు జక్కుల సారయ్య, కోశాధికారి మొగిలి రాజయ్య, కార్యదర్శులు జక్కుల కొమురయ్య, రాజయ్య, మల్లయ్య, సమ్మయ్య, రాజ మల్లయ్య పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌ల ఏర్పాటుతోనే సమగ్రాభివృద్ధి

### మండల మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపకులు అజయ్



**భీమదేవరపల్లి మార్చి 15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా పరి పాలన చేస్తూ మున్నూరు కాపు కార్పొరేషన్ తోపాటు వివిధ కులాల కార్పొరేషన్ ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మున్నూరు కాపు సంఘం మండల వ్యవస్థాపకులు ఆరకాల అజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ లో ని సబ్బండ వర్ణాల ప్రజలు ఆర్థికంగ వెనకబడ్డారని,స్వరాష్ట్రంలో మేలు జరుగుతుందని బావించము.కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిష్ట నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.అందులో భాగంగానే మున్నూరు కాపు కార్పొరేషన్ తో పాటు వివిధ కార్పొరేషన్ లను ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. మున్నూరు కాపు కుటుంబాలకు హార్దిక చేయూతని అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు నిధులు ఇవ్వాలని, నిధులు ఉంటేనే మున్నూరు కాపుల అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మున్నూరు కాపుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలన్నారు.

# ముల్కనూర్‌లో కాన్షిరం జయంతి వేడుకలు...





## పండ్లు పంచిన బిఎస్పీ నాయకులు

**భీమదేవరపల్లి మార్చి 15 (నినాదం న్యూస్)** బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు బహుజ నులకు రాజ్యాధికారం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన దాదాసాహెబ్ మాన్యశ్రీ కాన్సిరాం 90వ జయంతి సందర్భంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నిరజ, హుస్నా బాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరేష్ ఆధ్వ ర్యంలో జయంతి కార్యక్రమం. స్థానిక ఆసుప త్రిలో పండ్ల పంపిణీ చేశారు.
నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నడిగోటి నరేష్ మాట్లాడుతూ తర తరాలుగా అణచివేతకు గురవుతున్న అణగారిన వర్గాల ప్రజలకు దేశం లోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్ అధికారం లోకి తీసుకు వచ్చిన బహుజన యోధుడు మాన్యశ్రీ కాన్సిరాంకి భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో బీఎస్పీ సీనియర్ నాయకులు తూముల స్వామి, వడ్లూరి కుమార్ ,మాజీ మండల అధ్యక్షులు తాడూరు చిరంజీవి గడిపె బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి గడిపె సందీప్, తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, నద్దునూరి విజయ్, మిడిదొడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.42 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు మేయర్ భూమి పూజ

### విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల డివిజన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి



**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్ ):** విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల డివిజన్ల ను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మా పాలకవర్గం పనిచేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి లో భాగంగా సోమవారం రోజు 1,10 డివిజన్ లలో మేయర్ యాద గిరి సునీల్ రావు పర్యటించారు. దాదాపు 42 లక్షలతో రెండు డివిజన్ లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1 వ డివిజన్ స్టార్ హాస్పిటల్, తిలక్ నగర్ లో 30 లక్షల నిధులతో స్థానిక కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమీ పూజ చేశారు. మరో వైపు 10 వ డివిజన్ కట్టరాంపూర్ ప్రాంతంలో నగరపాలక సంస్థ కు చెందిన 12 లక్షలతో స్థానిక కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ తో కలిసి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా నాణ్యత తో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశా రు. మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, గ్రామ పంచా యితీ పరిదిలో ఉన్న తీగలగుట్టపల్లి 1 వ డివిజన్ ప్రాంతం గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి కి నోచుకోక చాల సమస్యలు తిష్ట వేసాయన్నారు. నగరపాలక సంస్థలో కలిసిన తర్వత కొత్తగా చాలా కాలనీలు, వీదులు ఏర్పడి ప్రజల నుండి చాలా సమస్యలు మాదృష్టికి వచ్చాయని తెలిపారు.గత 4 సంవత్సరాల మా పాలకవర్గం ఈ ప్రాంతం అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించి 1వ డివిజన్ 2వ డివిజన్ పరిదిలోని తీగలగుట్టపల్లి ప్రాంతంలో చాలా సమస్యలు పరిష్కరించి... అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు, ప్రజల నుండి వచ్చిన డిమాండ మేరకు నిధులను కేటా యించి దశల వారిగా పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేసి త్రాగు నీటి సమస్యను తీర్చేందుకు నూతన మంచి నీటి పైపులైన్ పనులు కూడ చేశామన్నారు. ఇప్పటికే తీగల గుట్టపల్లి ప్రాంతంలోని పలు కాలనీల్లో సమస్యలు పరిష్కరించగా మరిన్ని సమస్యలు మా దృష్టికి రావడంతో వాటికి కూడ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ కల్చరల్ పోటీలో మడిపల్లి వాసికి బహుమతి




**జమ్మికుంట, మార్చి15( నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ నిర్వహించిన కల్చరర్ పోటీలలో జమ్మికుంట మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య రాష్ట్రస్థాయిలో రెండు బహుమతులను గెలుపొందారు.. తెలం గాణ ట్రాన్స్కో డిస్కం ఇంటర్ సర్కిల్ కల్చరల్ ఈవెంట్ లో మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య విద్యుత్ శాఖ లో ఉద్యోగం చేస్తూ కల్చరల్ ఆక్టివిటీస్ లో పాల్గొన్నారు.. రాష్ట్ర స్థాయిలో మోనో ఆక్షన్ ఈవెంట్ లో మొదటి బహుమతి అందు కున్నారు.. ఫ్యాన్సీ డ్రెస్ స్టేట్ లెవెల్‌లో మూడవ బహుమతి అందుకున్నారు..కాగా ఈ సంవత్సరం రెండు బహుమతులు గెలుపొందారు.. ఇందుకుగాను గ్రామ ప్రజలు తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సూపరిండెట్ ఇంజనీర్ యాదగిరి, శ్రీకాంత్, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీలత, స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఆఫీసర్ జగన్నాథ్ పాల్గొన్నారు..

# సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**సుల్తానాబాద్, మార్చి 14 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పా డిన కొద్ది కాలంలోనే వైశ్యకార్పొరేషన్ ఏర్పాటు కు ఆమోదం తెలిపింది.ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ఆమోదం తెలుపడంతో సుల్తానాబా ద్ ఆర్యవైశ్యు లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మే రకు గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆ ధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఎమ్మె ల్యే విజయ రమణారావు చిత్రపటాలకు క్షీరాభి షేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం



లో పట్ట ణ ఆర్యవైశ్య సంఘం నాయకులు,మండల, యువజన ఆర్యవైశ్య సంఘం నాయకులు, కొ మురవెల్లి రామ్మూర్తి,కొమురవెల్లి భాస్కర్, వల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న,కాసం రామన్న,అను గం వెంకటరాజం,అల్లంకి లింగమూర్తి,పల్లా కి షన్,పల్లా సుధాకర్,అల్లంకి ఆనందం ,అల్లంకి సత్యనారాయణ,అల్లంకి అరుణ్,అల్లంకి హరీష్ కుమార్,కాసం సత్యనారాయణ,మాదూరి ప్ర సాద్,నగునూరి రాజేంద్ర ప్రసాద్,సిరి పురం ర మేష్,అయితురమేష్,రామిడి రవీందర్, శివ నాత్రి ప్రసాద్, సముద్రాల విష్ణు,ఎలుగూరి సు రేష్, పల్లా సురేష్,బొడ్డ శ్రీనివాస్,అల్లంకి అశో క్,పల్లా భగవాన్,కొమురవెల్లి హరిష్, మినుపాల ప్రకాష్ రావు,గాజుల రాజమల్లు, సాయిరి మ హేందర్,బిరుదు కృష్ణ.అంతటి అన్నయ్య గౌ డ్,దన్నమనేని దామోదరరావు,చిలుక సతీష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొ న్నారు.

# ఆయన కళ్ళు.. ఇద్దరికి వెలుగులు

- మరణించినా చూపు సజీవం
- నేత్రదానం చేసిన కల్వచర్ల నివాసి కురుమల్ల భూమయ్య
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 15 నినాదం న్యూస్:**
మరణించినా ఆయన చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించి, ఈ లోకాన్ని ఆ కళ్ళు చూస్తూనే ఉన్నాయి. కమాన్ పూర్ మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య(52) అనే నిరుపేద కూలి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. భూమయ్య నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి చూపును ప్రసాదించినట్లు అవుతుందని, మృతుని కుటుంబ సభ్యులకు కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి అవగాహన కల్పించగా, మృతుని భార్య లక్ష్మి, కుమారుడు, కోడలు కుమార్-సింధు, కూతురు, అల్లుడు స్వరూప-తిరుపతి, సోదరుడు రాజయ్య అంగీకారాన్ని తెలిపారు. దింతో సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నూక రమేష్ ఆధ్వర్యంలో భూమయ్య నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించిన మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డితోపాటు స్పందించిన నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మాచారి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, గౌరవ సలహాదారులు సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, ప్రతినిధులు చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, కవిత, ఆనంతరాములు, కమాన్ పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అభినందించారు. భూమయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## నేడు అభివృద్ధి పనులు
# ప్రారంభించనున్న ఎమ్మెల్యే వినోద్



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 15 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారు.మధ్యాహ్నం12 గంటలకు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఇండ్ల పట్టాల పంపిణీ,1గంటకు మున్సిపల్ కార్యాలయంలో నూతన జెసిబి వాహన ప్రారంభోత్సవం చేయనున్నారు.అదేవిధంగా పట్టణంలోని పద్మశాలి భవన్ బెల్లంపల్లిలో జరగనున్న కాంగ్రెస్ నాయకులు చింతపండు శ్రీనివాస్ కూతురి వివాహం,సీనియర్ నాయకులు జంజీరాల రాజం మనవరాలు వివాహ వేడుకలకు ఆయన హాజరుకానున్నారు.

# కాంగ్రెస్ నాయకుని వాహనం అడ్డుకున్న ప్రజలు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి15(నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్ర నగర్ లో తాము ఎదుర్కొంటున్న మంచినీటి కొరతను తీర్చాలని డిమాండ్ చేస్తు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ వాహనాన్ని అడ్డుకొని శుక్రవారం బస్తి ప్రజలు నిరసన తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ వార్డులో పర్యటించిన సందర్భంగా వార్డులో మంచినీటి కొరత లేకుండా చేస్తానని హామీ ఇచ్చారని,హామీ ఇచ్చి ఇప్పటికి 3నెలలు గడిచినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకుపోవడంతోనే ఆయన వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలిపినట్లు స్థానిక బస్తీ ప్రజలు తెలిపారు. అదేవిధంగా మరికొంతమంది 17వ వార్డు ప్రజలు తమవస్తులను మంచినీటి సమస్య ఉందని ఆయనకు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.రెండు మూడు రోజుల్లో 3,17వార్డుల్లో బోర్వెల్ ఏర్పాటు చేసి నీటి కొరత లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన బస్తి ప్రజలకు తెలిపారు.

## చెన్నూరు నియోజకవర్గం
## అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం
**-ఎమ్మెల్యే గడ్డం వివేక్**



**మంచిర్యాల ప్రతినిధి మార్చి15 (నినాదం న్యూస్):**
చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు.అన్నారం గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను కలిసి వారి సమస్యల గురించి ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారెంటీలను అర్హులైన ప్రజలందరు వినియోగించుకోవాలని సూచించారు.రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.తన పేరుతో ఎవరైనా అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లయితే తనకు నేరుగా తెలపాలని అలాంటి వారిని సహించేది లేదని ఆయన హెచ్చరించారు.మాజీ జడ్పి వైస్ చైర్మన్ మూల రాజి రెడ్డి,గంగుల సీతారాం రెడ్డి,గ్రామ అధ్యక్షులు గుడిసెల శశిపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

# గోశాలలోని గోవులకు పశుదాన అందజేత
**-ప్రముఖ వ్యాపారి వాసాల శ్రీలత శ్రీనివాస్**





**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారి వాసాల శ్రీలత శ్రీనివాస్ దంపతుల కుమారుడు వాసాల సాయి మాధవ పుట్టినరోజును పురస్కరించుకొ ని గోవులకు పశు దాన అందజేశారు. ఈ వారు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా దుబా రా ఖర్చు లు మాని గోవులకు పశుగ్రాసం,పశు దాన అందజేసి గోసంరక్షణ లో పాలు పంచుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమా ర్తె వాసాల శ్రీవాణి,గోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య,బండారి భాగ్యలక్ష్మి, ఎనగం దుల శివకృష్ణ,జాకీ రమేష్,నూక రామ దాస్,గుండా రవీందర్ పాల్గొన్నారు.దాతకు గో శాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసి డిపోమేనేజర్‌గా విశ్వనాథ్



ఆసిఫాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ గా విశ్వనాథ్ గారు శు క్రవారం బాధ్యతలు చేపట్టారు .ఇక్కడ పనిచేసిన శ్రీధర్ గారు రాణిగంజ్ డిపో కు బదిలీ పై వెళ్లారు .ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఆసిఫాబాద్ డిపో అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు .ఈ సదర్భంగా డిపో మేనేజర్ ను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## కాన్షిరాం కలలు కన్న బహుజన రాజ్యం తెలంగాణలో నిర్మిస్తాం
**-బీఎస్పీ చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జి కొంకటి శేఖర్**



**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్):**
శుక్రవారం రోజున బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి అసెంబ్లీ కమిటీ అధ్వర్యంలో బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షిరాం జయంతిని పురస్కరించుకొని గంగాధర మండలంలో హెడ్ క్వార్టర్స్ లో కాన్షిరాం జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది పూలమాల వేసి అంతరం కేకు కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భ%శీ%గా బీఎస్పీ చొప్పదండి అసెంబ్లీ కొంకటి శేఖర్ మాట్లాడుతూ,భారతదేశ రాజకీయాల్లో పెను భూకంపం సృష్టించిన బహుజన పోరాట యోధుడు మాన్యవర్ కాన్షిరాం 90వ జయంతి జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయి అని అన్నారు కాన్షిరాం కలలు కన్నా బహుజన రాజ్యాం దా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ద్వారా సాధ్యం అని అన్నారు పేద వర్గాలకు రాజ్యాధికారం అనేది అందని ద్రాక్ష అయినది అని అన్నారు తప్పకు%శీ%డా కాన్షిరాం కళలను నిజం చేస్తాం అని సామాన్యలను కూడా చట్ట సభల్లోకి పంపిన చరిత్ర బీఎస్పీ పార్టీది అని అన్నారు రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బీఎస్పీ ఆశయాలను కిందికి స్థాయి వరకు తీసుకెలుతాం అని అన్నారు ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షులు శామీమ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అక్కనపెల్లి శేఖర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్, అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు నలువల శ్రీనివాస్, మల్యాల మండల అధ్యక్షులు జలేందర్ , రామడుగు మండల అధ్యక్షులు ఆరేపల్లి వినోద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**మంచిర్యాల ప్రతినిధి మార్చి15(నినాదం న్యూస్):**

రాష్ట్రంలోని16కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు చిత్రపటాలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాల వలన ప్రజలలో మంచి స్పందన వచ్చిందని,అదేవిధంగా16కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి అన్ని కులసంఘాలకు ప్రత్యేక గౌరవం దక్కించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే



చెందుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తు ముందుకు సాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,మల్లారం చినరాజం,రొడ్డ శారద,కారుకూరి రామచందర్,నాతరి స్వామి,గెల్లి జయరాం (డిసిసి ప్రధాన కార్యదర్శి), నయీమ్,బండి రాము,కంకటి శ్రీనివాస్,లెంకల శ్రీనివాస్,డికొండ రాయలింగం,సిలివేరు సత్యనారాయణ,రొడ్డ శ్యాం,కె సతీష్,గొడుగు రఘు,మీనుగు సరోజ ,కావ్య జ్యోతి,ముల్కల మంగ,యాట సుజాత,నాతరి అన్నపూర్ణ,ఆళ్ల స్వప్న,ఆరేపల్లి శోభారాణి,తోకల శ్వేత,దొంత మహేంద్ర,పోచంపల్లి హరీష్,రామిల్ల ప్రదీప్,ఆసం అఖిల్,శ్రీమంత్,సాయి కిరణ్,గాజుల సంతోష్,షంషీర్,కిరణ్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వాటర్ బాటిళ్లు పంపిణీ






**సిర్పూర్, మార్చి 15(నినాదం న్యూస్):** పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలం కౌటాల, ముత్యంపేట, బోదెంపల్లి, గుండాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కౌటాల కేజీబీవీ, మోగడ్ దగడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం కౌటాల ఎస్ఐ మధుకర్ పరీక్ష ప్యాడ్ లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాస్తున్న 250 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వాటర్ బాటిల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మదుకర్ మాట్లాడుతూ పరీక్షలంటే అనవసర ఆందోళన చెందవద్దని సూచించారు. ఎలాంటి ఒత్తిడి కి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలు నిర్భయంగా రాయాలని ఒక లక్ష్యంతో చదువుకోవాలని కోరారు. విద్యార్థులు ర్యాంకులు సాధించే విధంగా పట్టుదలతో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలను నేర్చుకోవాలని ఎస్సై మదుకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి .కారి డి. సోమయ్య, ప్రధానోపాధ్యాయులు జి. హనుమంతు, బాలాజీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా వచ్చినా ఆశీర్వదించండి

**-బలహీన వర్గాలకు న్యాయం జరిగేల మా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుంది**



**కరీంనగర్, మార్చి 15 (నినాదం న్యూస్ )**

నేడు నగరంలోని ఇందిరా గార్డెన్స్ లో కరీంనగర్ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ కుల గణన కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కుల సంఘాల ఐక్యవేదిక సభకు వైద్యుల అంజన్ కుమార్ ఆహ్వాన కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేసిన వివిధ బీసీ కుల సంఘాలకు ధన్యవాదాలు. బలహీన వర్గాలకు న్యాయం జరిగేల మా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుంది. ప్రతి కుటుంబంలో విద్యకు మరింత ప్రాధాన్యత ఇస్తే ఆ కుటుంబం మరింత ఎదుగుతుంది తల్లిదండ్రులు ఒక పూట తిన్న తినకపోయినా తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించడంలో తల్లిదండ్రులు అత్యంత బాధ్యతగా వ్యవహరించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని రెండు చేతులతో దండం పెట్టి విజ్ఞప్తి చేస్తున్నా. బలహీన వర్గాల బిడ్డగా కుల వృత్తులకు మరింత అభివృద్ధి జరగడానికి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసాం, గతంలో ఉన్న కార్పొరేషన్లు యధావిధిగా కొనసాగుతాయి, వీటిపై అపోహలు వద్దు. కుల వృత్తులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి ఆధునాతన సౌకర్యాలతో వృత్తులను మోడర్న్ గా తీర్చిదిద్దుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం 16 కార్పొరేషన్ ల ఏర్పాటు తొలి అడుగు. కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా బలోపేతం అవడం పై మరింత ముందుకు పోతాం కార్పొరేషన్ లు గత ప్రభుత్వం మాదిరి ఉత్సవ విగ్రహాలుగా మారవు వాటికి అత్యధికంగా నిధులు కేటాయించి వృద్ధిలోకి తీసుకువస్తాం. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్పొరేషన్ ల పై కూడా కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నారు, అది సరైనది కాదని కాద మేమెంతో మాకాంతా అన్న నినాదంతో బీసీ కుల గణన తీర్మానం చేసుకున్నాం. మన వర్గాలు రాజకీయంగా , సామాజికంగా, ఆర్థికంగా వృద్ధి చెందాలంటే ఐక్యంగా ఉండాలి. అని మంత్రి పొన్నం తన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఏ కిరణ్ కుమార్, కేశి పెద్ది శ్రీధర్ రాజు, మెతుకు సత్యం, మడుపు మోహన చారి, నాంపల్లి శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షులు పూసాల సంపత్,వీర దేవేందర్ పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల, మార్చి 15 (నినాదం న్యూస్):**ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10,000 మంది బీసీ (ఏ బి డి)అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్ లైన్ లో %ఔఔఔ.ంఎఎరబనఎఎఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ%వెబ్ సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మరిన్నీ వివరాలకు 040-24071178 లేదా 040-27077929 సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులను ప్రేరేపించిన ప్రేరణ



**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్ ):**

విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించడం చాలా స్ఫూర్తిదాయకమని విజయాలను నమోదు చేయవచ్చని డా కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి , సమన్వయకర్త, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక దేశారాజ్పల్లిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో విద్యార్థుల కేరింతల మధ్య ప్రేరణ పేరుతో నిర్వహించి నటువంటి పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేడుకలను పలు సాంప్రదాయాలను పాటిస్తు, జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు పలు పోటీలలో పాల్గొనడానికై తగిన ప్రోత్సహం అందించాలని అన్ని రకాలుగా వారికి తోడ్పాటును అందించినట్లయితే సంచలన విజయాలను నమోదు. చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు క్రికెట్ రంగాన్ని ఉదాహరణ తీసుకునట్లైతె పలు ప్రఖ్యాత క్రీడాకారులు కృషి చేసి దేశానికి చాలా గొప్పగా చేయూతనిస్తూరని ఉంటున్నారని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా తెలిపిన విషయాలను చేయాల్సిన పనులను ఎటువంటి ఆలస్యం లేకుండా చేయాలని సూచించారు. ముఖ్యంగా నేటి యువత ఉపాధి అవకాశాల పట్ల అవగాహన లేకపోవడం వలన అసాంఘీక కార్యక్రమాలను భానిస అవుతూ ఉజ్వల భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా ఆదాయపు మార్గాలను కూడా కోల్పోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు ఇవి తల్లితండ్రులు గమనించాలని చెప్పారు. నరేందర్ రెడ్డి ప్రత్యేక్ష పర్యావేక్షణలో విద్యార్థులు చదువుకోవడం చాలా అదృష్టమని చెప్పారు. కరీంనగర్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలబెడుతున్న నరేందర్ రెడ్డి కి ప్రత్యేకమైన అభినందన తెలియజేస్తు భవిష్యత్ లో మరిన్ని శాఖలను ప్రారంభించి విద్యారంగ అభివృద్ధికై కృషి చేస్తు ఇతరులకు ఆదర్శప్రాయులుగా ఉంటారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్):**



వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ ఇన్ స్పెక్టర్ వి.రవి తెలిపారు. జమ్మికుంటకు చెందిన శ్రీరా మోజు రాజేష్ ఈ నెల 14 (గురు వారం) ఉదయం 4 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లిపోయారని, తిరిగి ఇంటికి రాలేదని అతని భార్య శ్రీ రామోజు దివ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# వినియోగదారులు మోసపోకుండా అవగాహన కల్పించాలి

● అదనపు కలెక్టర్. జె. శ్రీనివాస్



**నల్గొండ బ్యూరో,మార్చి 15(నినాదం న్యూస్):** సాంకేతిక విజ్ఞానం పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారులు మోసపోకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంవత్సరం "కృత్రిమ మేధస్సు- జాగ్రత్తలు సమస్యలు " అనే అంశంపై ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నదని మనిషిలాగే రోబోలు ఇతర ప్రత్యామ్నాయ పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నదని, భవిష్యత్తులో ఇది మానవాళికి ఉపయోగకరంగాను మరో రకంగా ఇబ్బందికరంగా మార,నున్నదని దీనిని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు వస్తు, సేవల వినియోగంలో మోసపోకుండా ముందుగానే అవగాహన కల్పించాల్సిన బాధ్యత వినియోగదారుల సంఘాలు, ప్రభుత్వ సంస్థలు తదితరులపై ఉందనిఅన్నారు. ఇందుకుగాను వినియోగదారుల సంఘాలు తరచూ అవగాహన సమావేశాలను నిర్వహిస్తూ వినియోగదాలను చైతన్యం చేయాలని కోరారు.

జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఫుడ్ కమిటీ సభ్యులు సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా వినియోగదారుల సంఘం సభ్యులు గురువయ్య, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ కోపరేటివ్ ప్రెసిడెంట్ హిమగిరి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా ఫుడ్ ఇన్స్పెక్టర్, లీగల్ మెట్రాలజీ, ఎల్పిజి ద్వారా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం



**కోదాడ,మార్చి 15 (నినాదం న్యూస్):** కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల పలువురు కమ్మ సంఘం కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రేణుక చౌదరి ల ఫ్లెక్సీ ల కి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ... పలువురు కమ్మ సంఘం నాయకులు....మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలించిన కమ్మ కార్పొరేషన్ సాధనకై ఎన్నో ఉద్యమాలు చేసిన పట్టించుకోనే నాధుడే లేడని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తక్కువ సమయంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి కాకతీయ కమ్మ సంక్షేమసంఘం అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోదాడ గ్రామ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, టిడిపి రాష్ట్ర నాయకులు సైదేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్ ముత్తవరపు రామారావు, సజ్జ రామ్మోహన్రావు , నలజాల శ్రీనివాస్, కృష్ణారావు గోవిందరావు మల్లెల పుల్లయ్య సాధినేని అప్పారావు కోటేశ్వరావు నల్లపునేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టవద్దు

● జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, మార్చి 15(నినాదం న్యూస్):** యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది పెట్ట వద్దని నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మిల్లర్లతో రైస్ మిల్లర్స్ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ప్రయివేట్ గా కొనుగోలు చేస్తున్న సన్న వడ్లకు ధరలను తగ్గించవద్దని, కటింగులు చేయకూడదని, రైతులకు ఇబ్బందులకు గురి చేయవద్దని మిల్లర్లను ఆదేశించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి పి.



శ్రీకాంత్, తహసీల్దార్, ఉప తహసీల్దార్ పౌర సరఫరాలు షేక్ జవెద్, మిర్యాలగూడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ సింగ్, మిర్యాలగూడ వ్యవసాయశాఖ ఆధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన విశ్వబ్రాహ్మణుల బతుకులు మాత్రం మారలేదు

● మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బొగోజు నాగేశ్వరా చారి



**కేసముద్రం మార్చి 15 (నినాదం న్యూస్):** ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల బతుకులు మారలేదని కేసముద్రం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బొగోజు నాగేశ్వరా చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదలచేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. పుట్టిన పసి బాలుడి బొడ్డు కోసే కత్తి నుండి మరణించి నప్పుడు ఉపయోగించే సామాగ్రి తయారు చేసేది విశ్వబ్రాహ్మణ కులస్తుమని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విశ్వకర్మ వారసులం విశ్వబ్రాహ్మణుల జీవితాలు బాగుపడతాయని ఆశించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి అమరులైన వారిలో శ్రీకాంతాచారి తో పాటు మరెందరో ఉన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం ఏమి చేసింది లేదని ఎద్దేవా చేశారు. చారి పప్పుచారులని గత ప్రభుత్వ పాలకులు విమర్శలు చేశారని వారికి తగిన గుణపాఠం జరిగిందని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారితే మా బతుకులు మారుతాయని ఆశించిన తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులకు మాత్రం నిరాశగా మిగిలిపోయాయి. రాష్ట్రంలో అన్ని కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు మాత్రం ప్రత్యేక కార్పొరేషన్ కు ప్రకటించకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు ఉన్నప్పుడు కనీసం విశ్వబ్రాహ్మణుల కుల వృత్తికి ఉపయోగపడే పనిముట్లు, మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పటికే ఆయా పల్లెటూర్లలో విశ్వబ్రాహ్మణుల కులవృత్తి పైన ఆధారపడిన విశ్వబ్రాహ్మణుల కుటుంబాలు తినడానికి తిండి లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ,ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణులకు నూతనంగా ఏర్పాడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీఎం ముఖ్య సలహాదారుడు మా మండల వాసి వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవ చూపి సీఎం రేవంత్ రెడ్డి, ఆయా మంత్రుల దృష్టికి, తీసుకెళ్లాలని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# మాదరపు సత్యనారాయణకు సోదర వియోగం

● పరామర్శించిన ఎంపీ కవిత, ఎమ్మెల్సీ రవీందర్ రావు

**కేసముద్రం, మార్చి 15 (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల వెంకటగిరి గ్రామనికి చెందిన భారాస జిల్లా నాయకులు మాధారపు సత్యనారాయణ రావు సోదరుడు స్వర్గస్థులవగా పార్థివదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన భారసబిజిల్లాబిఅధ్యక్షులు మహబూబాబాద్బిపార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మర్రి రంగ రావు, మర్రి నారాయణ రావు, బాణోత్ రవి కుమార్ , జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, కో ఆప్షన్ నజ్జు, కముటాం శ్రీను కేశన స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మరియు విలేజ్ కేసముద్రం మాజీ సర్పంచ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



NewsNinadam newsninadam ninandamtelugu నినాదం

# సీతారాం నాయక్‌కు ఎంపీ టికెట్ పట్ల హర్షం..

**కేసముద్రం మార్చి 15 (నినాదం న్యూస్)**

ప్రొఫెసర్ సీతారాం నాయక్ భారతీయ జనతా పార్టీ ఎంపీ టికెట్ ప్రకటించడం పట్ల మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల బిజెపి అధ్యక్షుడు పంజాల దేవరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సీతారాం నాయక్ గిరిజన యూనివర్సిటీ కోసం గతంలో కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారన్నారు. అభివృద్ధిపై ముందు చూపు కలిగిన మేధావి, ప్రజా అవసరాలకు అనుగుణంగా



ఆలోచనలు చేసి కార్యరూపం దాల్చేందుకు నిరంతరం కృషి చేస్తారన్నారు. దేశవ్యాప్తంగా మోదీ హవా కొనసాగుతున్నందున యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు కమలం గుర్తుకు ఓటేసి సీతారాం నాయక్ ను ఎంపీగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీపీ చంద్రమోహన్



**కేసముద్రం మార్చి 15 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలోని పారిశ్రామిక వాడలో అధ్వానంగా మారిన రహదారి నిర్మాణానికి ఎట్టకే లకు మోక్షం లభించింది. మండల పరిషత్ సాధారణ నిధులు సుమారు నాలుగు లక్షల వ్యయంతో సిద్ధార్థ మిల్లు నుంచి గోపికృష్ణ మిల్లు వరకు సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ ఓలం చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కరెంట్ స్తంభం ఏర్పాటు

**ఖానాపూర్, మార్చ్ 15 ( నినాదం న్యూస్)**

ఖానాపూర్ పట్టణంలోని ఐదవ వార్డులోని టవర్స్ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రమాదకరంగా ఉన్నటువంటి కరెంటు స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయించారు.వదులుగా ఉన్నటువంటి వైర్లను పైకి లాగి ఎలాంటి ప్రమాదం లేకుండా బిగించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ AE గారు, లైన్ మెన్, జె ఎల్ ఎం అధ్వర్యంలో కౌన్సిలర్ పరిమి లత సురేష్ దగ్గరుండి సమస్యను క్లియర్ చేయించడం జరిగినది అని కౌన్సిలర్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎలక్ట్రిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ వలసలు..?

**అనంతగిరి మండలం నుండి పలువురు నాయకులు చేరెందుకు రంగం సిద్ధం....**

**కోదాడ,మార్చి 15 (నినాదం న్యూస్):** ఎంపీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో పట్టు సాధించేందుకు పావులు కదుపుతుంది. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుంది. గత మూడు నెలలుగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడా కూడా ఇతర పార్టీల నుండి నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. ప్రస్తుతం ఎంపీ ఎన్నికల సమీపిస్తున్న వేళ నల్గొండ ఎంపీ సీటును కైవసం చేసుకునేందుకు అధికార పార్టీ కాంగ్రెస్ వలసలను ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నాయకులు నుండి నాయకులను చేర్చుకునేందుకు సిద్ధంగా ఉండటంతో.. . అనంతగిరి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేరకు రెండు రోజుల క్రితం ఆ పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు ఇంట్లో సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. కేవలం మూడు నాలుగు రోజుల్లోనే స్థానిక ఎమ్మెల్యే పద్మావతి



రెడ్డి సమక్షంలో చేరేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చేరికలు ఆ పార్టీకి చెందిన పలువురు గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ఆ పార్టీ మండలం ముఖ్య నాయకులు, ఉన్నట్లు తెలుస్తుంది. ఈ చేరికలతో అనంతగిరి మండలంలో టిఆర్ఎస్ పార్టీ తన ప్రాబల్యం పూర్తిగా కోల్పోతుందని, పార్టీ అధిష్ఠానం కలగజేసుకుని చేరికలను నిలిపివేసేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఆ పార్టీ నాయకుల అభిప్రాయపడుతున్నారు.

# గేట్‌వాల్ రిపేర్ చేసేదెన్నడు ?



- కలుషితం అవుతున్న నల్ల నీరు..
- ఏండ్లు గడుస్తున్న రిపేర్‌కి నోచుకోని వైనం
- ప్రత్యేక అధికారి పాలనలో కూడా పట్టింపు కరువు..
- ప్రమాదాన్ని పొంచి ఉన్న గేట్‌వాల్..

**కేసముద్రం మార్చి 15 (నినాదం న్యూస్):** మండలంలోని నారాయణపురం గ్రామంలోని బొడ్రాయి దగ్గర ఏండ్లు గడుస్తున్న గేట్ వాల్ రిపేర్ కి నోచుకోని వైనంగా మారింది. గేట్ వాల్ లీకేజీ అవ్వడంతో గేట్ వాల్ కు రక్షణగా సిమెంటు రింగులు గాని చాంబర్ లాంటిది ఏర్పాటు చేయలేదు.నిలిచిన నీరు ఎటు వెళ్లకుండా నిలిచిపోవడంతో గేట్ వాల్ ప్రక్క నుండి నీరు మెయిన్ పైపు ద్వారా ఇంటింటికి వెళ్లే పైపులోకి నీరువెళ్లి కలుషితం జరుగుతుంది. ఈ మేరకు గ్రామంలోని ప్రజలు చర్మ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు గత గ్రామ స్థాయి పాలకులకు, పంచాయితీ కార్యదర్శి కి చెప్పిన ఫలితం మాత్రం శూన్యంగా మారింది. గ్రామ పంచాయతీకి వచ్చేటువంటి వివిధ నిధులు లక్షల రూపాయలలో ఖర్చుచేసి స్వాహా చేస్తున్నారు.కానీ ఏండ్లు గడుస్తున్న వేయిలరూపాయి లలో ఖర్చుపెట్టి రిపేర్ చేయకపోవడం ఏంటని ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారి పాలనలోనైనా గేట్ వాల్ లీకేజీ రిపేర్ చేయించకపోవడం .. ప్రమాదాన్ని పొంచి ఉన్న గేట్ వాల్..కంటికి కనిపించకుండా ఉందా సమస్య.. అధికారుల నిర్లక్ష్య వైఖరి నిమ్మకు నీరెత్త నట్లుగా ప్రవర్తించడం గల కారణాలు ఏంటో మరి ... ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి వెంటనే చొరవచూపి గేట్ వాల్ లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.